www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 04 | జనవరి | 2026
పేజీలు : 8

## కొత్తగూడెంలో ఏసిబి దాడి

**- పట్టుబడ్డ అటవీ అధికారులు**



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** అవినీతికి అలవాటుపడి లంచం తీసుకుంటుండగా ఏసిబి అధికారులు దాడి చేసి ఇద్దరు అటవీ అధికారులను అదుపులోకిని తీసుకున్న సంఘటన శనివారం జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం టిఎఫ్‌డిసి ప్లాంటేషన్ మేనేజర్ (అటవీ రేంజ్ అధికారి) తాడి రాజేందర్, డివిజనల్ మేనేజర్ తాటి శ్రావణి కాంట్రాక్టర్ వద్ద జామాయిల్ కట్ చేసిన బిల్లు చెల్లించేందుకు లంచం డిమాండ్ చేశారు.జామాయిల్ కటింగ్ చేసిన కాంట్రాక్టర్ బిల్లులు చెల్లించాలంటూ అధికారుల వద్దకు వెళ్లగా ఆ అధికారులు 32 వేల టన్నుల ఉందని, ప్రభుత్వం ఒక్కొక్క టన్నుకు రూ.750 చెల్లిస్తుందని, టన్నుకు రూ.150 లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇరు వర్గాల మధ్య ఒప్పందం ప్రకారం కాంట్రాక్టర్ రూ.90 లంచంగా చెల్లించేందుకు అంగీకరించాడు. ఇందులో భాగం తొలివిడత యూనిట్‌లో మిగతా 2లో..

# ప్రశ్నించే గొంతుకలై కదలి రండి





**-కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం**
**-18న ఖమ్మంలో చారిత్రిక సభ**
**-చర్లలో జాతాను ప్రారంభించిన నారాయణ**
**-సత్తుపల్లిలో బాగం హేమంతరావు**


భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే చారిత్రిక సభకు ప్రశ్నించే గొంతుకలై సబ్బండ వర్గాల ప్రజలు కదిలి రావాలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా॥ కె. నారాయణ పిలుపు నిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఈ సభ ఒక మైలురాయి కానుందని ఆయన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో ఐదు రోజుల పాటు జరగనున్న ప్రచార జాతాను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో నారాయణ మాట్లాడుతూ మతోన్మాదం దేశానికి ప్రమాదకరంగా మారుతుందని మతోన్మాద శక్తులను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం, శక్తి కమ్యూనిస్టులకు మాత్రమే ఉందన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో సిపిఐ ప్రచార జాతాను సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ దేశ ప్రజలు కమ్యూనిస్టుల అవసరాలను గుర్తిస్తున్నారన్నారు. భవిష్యత్తు ఉద్యమాలకు ప్రేరణగా నిలవనున్న సిపిఐ శత జయంతి ఉత్సవాల ముగింపు సభకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని, లక్షలాది మందితో జరిగే ఈ బహిరంగ సభ కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో ఓ మైలు రాయిగా నిలిచిపోనుందన్నారు. చర్ల నుంచి ప్రారంభమైన జాతా దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు మండలాల వరకు సాగగా సత్తుపల్లిలో ప్రారంభమైన జాతా వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వైరా, కొణిజర్ల మండలాల మీదుగా వి. వెంకటాయపాలెం వరకు సాగింది. సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా, ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కల్లూరు వెంకటేశ్వరరావు, ముత్యాల విశ్వనాథం, శింగు నర్సింహారావు తదితరులు నేతృత్వం వహించారు. 2లో

-ప్రజాపక్షం/ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం

## బడి బస్సులు భద్రమేనా?


(ఫైల్)

**-ప్రమాదాలతో తల్లిదండ్రుల్లో ఆందోళన**
**-ఫిట్‌నెస్ పైనా పలు అనుమానాలు**


(ఫైల్)

**ప్రజాపక్షం/ ఖమ్మం :** బడి బస్సుల భద్రతపై తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. శుక్రవారం జరిగిన రెండు బస్సు ప్రమాదాలు ఈ ఆందోళనకు కారణమవుతున్నాయి. రెండు వేర్వేరు ఘటనల్లో బస్సులు బోల్తాపడినప్పటికీ విద్యార్థులకు స్వల్ప గాయాలతో బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు. బస్సు డ్రైవర్ల విషయంలో యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులను తీసుకెళ్తున్న బస్సులకు సంబంధించి డ్రైవర్లు కనీస నిబంధనలు పాటించకపోవడం, కేవలం ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే ఏదో హడావుడి చేసి ఉపశమనపు చర్యలు చేపట్టి ఆ తర్వాత వదిలేస్తున్నారు. రవాణా శాఖాధికారులు కూడా ఈ విషయంలో పట్టిపట్టన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కొన్ని స్కూల్ బస్సులు పోతుంటే ఫ్యాక్టరీలో పొగ వచ్చినట్లు బస్సుల నుంచి పొగ వెలువడుతుంది. అయినా రవాణా శాఖాధికారులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తున్నారు. ఏ విద్యా సంస్థకు ఎన్ని బస్సులు ఉన్నాయి, ఎంత మంది డ్రైవర్లు ఉన్నారు. డ్రైవర్లంతా లైసెన్స్ కలిగి ఉండడంతో పాటు ఫిట్‌నెస్‌లో ఉన్నారా లేదా అని పరిశీలించాల్సిన అధికార యంత్రాంగం ఆ వైపు ఆలోచన చేయడం లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్కూల్ బస్సులను పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిన్న రెండు బస్సులు బోల్తా పడిన ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు కాబట్టి సరిపోయింది. అదే ప్రాణ నష్టం జరిగితే ఏమిటన్న ప్రశ్న ఉదయించినప్పుడు సమాధానం చెప్పలేని పరిస్థితి. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నేడు పోటు ప్రసాద్ స్మారక స్తూప ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ ఖమ్మం :** భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు, సిపిఐ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి పోటు ప్రసాద్ విగ్రహావిష్కరణ ఆదివారం గరిడేపల్లి మండలం రంగాపురంలో జరగనుంది. పోటు ప్రసాద్ స్వగ్రామం రంగాపురంలో జరిగే విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సిపిఐ జాతీయ నాయకులు డా॥ కె. నారాయణ, ఎంఎల్‌ఎ కూనంనేని సాంబశివరావు, పశ్య పద్మ, బాగం హేమంతరావు తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారు. ఉదయం 10 గంటలకు స్మారక స్తూప ఆవిష్కరణ జరుగుతుంది. రంగాపురంలో జన్మించిన పోటు ప్రసాద్ ప్రాథమిక విద్య అనంతరం కోదాడలో ఇంటర్, ఖమ్మంలో డిగ్రీ పూర్తి చేశారు. విద్యార్థి దశలో ఏఐఎస్‌ఎఫ్‌లో పనిచేసిన పోటు ప్రసాద్ ఏఐటియుసి జిల్లా రాష్ట్ర బాధ్యతలను నిర్వర్తించారు. సిపిఐ జిల్లా కార్యదర్శిగా రెండుసార్లు ఎన్నికై కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారు. 2024 నవంబర్ 27న గుండెపోటుతో మరణించారు. ఆయన స్మృతి చిహ్నంగా స్వగ్రామం రంగాపురంలో స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సిపిఐని గెలిపించి నివాళులర్పించిన గ్రామ ప్రజలు మరోసారి ప్రసాద్ పట్ల తమ అభిమానాన్ని చాటుకునేందుకు స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేశారు.

## భట్టి ప్రోద్బలంతోనే సిపిఎం కార్యకర్తలపై అక్రమ కేసులు, నిర్బంధం

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**
**- మధిరలో సిపిఎం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ**

2లో..



# ప్రశ్నించే గొంతుకలై కదలి రండి






**ప్రజాపక్షం/ఖమ్మం/భద్రాద్రి కొత్తగూడెం :** కమ్యూనిస్టుల ధ్యేయం ప్రజల సమస్యల పరిష్కారమేనని వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో అనేక పోరాట విజయాలను సాధించామని సిపిఐ జాతీయ నాయకులు డా॥ కె. నారాయణ తెలిపారు. శత వసంత ఉత్సవాల్లో భాగంగా చర్ల మండల కేంద్రంలో జాతాను ప్రారంభించిన అనంతరం కల్లూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడింది కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు. కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని తెలిపిన నారాయణ కమ్యూనిజం అజరామరమని ప్రజా సమస్యలు ఉన్నంత కాలం ఎర్ర జెండా రెపరెపలాడుతూనే ఉంటుందన్నారు. కమ్యూనిస్టులు అనేక త్యాగాలు చేశారని ఎందరో అమరులు ప్రజల కోసం ప్రాణాలు ఒడ్డిన చరిత్ర సిపిఐ దని ఆయన తెలిపారు. ఆర్‌ఎస్‌ఎస్, జన్‌సంఘ్ లాంటి మతోన్మాద శక్తులు ఈ దేశ ప్రజలను విభజించే కుట్రకు పూనుకున్నాయని నారాయణ తెలిపారు. ప్రజల కోసం ఏనాడు పనిచేయని మతోన్మాద శక్తులు దేవుని పేరుతో రాజకీయ లబ్ది పొందేందుకు యత్నిస్తున్నాయని ఆలోచన పరులైన ప్రజలు, మేధావులు ఈ కుట్రను బహిర్గతం చేసి మతోన్మాదులను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పేదలకు వ్యతిరేకమని బిజెపి మరోసారి చాటుకుందని జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్పు పథకం యొక్క స్వరూపాన్ని మార్చడం వెనక కుట్ర దాగి ఉందని పేదలను ఇబ్బందులు పెట్టడమే బిజెపి లక్ష్యమన్నారు. గోదావరి జలాల కోసం కమ్యూనిస్టులు పోరాడారని కానీ గోదావరి మీద ప్రాజెక్టులను నిర్మించడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని నారాయణ ఆరోపించారు. రాష్ట్ర విభజన సందర్భంగా పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలంలోని పలు మండలాలను ఆంధ్రాలో విలీనం చేశారని భద్రాచలం చుట్టూ ఉన్న ఐదు గ్రామ పంచాయతీలను తక్షణం తెలంగాణలో కలపాలని ఆయన డిమాండ్ చేశారు. చట్ట సభలకు వచ్చి ప్రజా సమస్యలపై స్పందించని నాయకులు శాసనసభకు రాజీనామా చేయడం మంచిదని నారాయణ సూచించారు. ప్రజా ధనంతో జీత భత్యాలు పొందుతూ చట్ట సభలకు రాకపోవడం శోచనీయమన్నారు. ఖమ్మంలో జరిగే సభ ద్వారా కమ్యూనిస్టుల శక్తిని చాటాలని ఆ సభ భవిష్యత్తు ఉద్యమాలకు దిక్సూచి కానుందన్నారు. జనవరి 18న ఖమ్మం నగరం లక్షలాది మందితో ఎరుపెక్కాలని ఆయన ఆకాంక్షించారు. సభకు ముందు కొమ్ము వాయిద్యాలు, డప్పు నృత్యాలు సందడి చేశాయి. నారాయణ స్వయంగా కొమ్ములు తగిలించుకుని డోలు వాయించాడు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, కందుల భాస్కర్, ఫయిన్, అడ్డగర్ల తాతాజీ, రూప తిరుపతి, పోతయ్య, పాల్వంచ రామారావు, ముత్యాలరావు, చల్లా లక్ష్మి నారాయణ, భద్రం, నాగేశ్వరరావు, సత్యనారాయణ, జాకీర్, అన్నపూర్ణ, వెంకటనర్సమ్మ, సర్పంచ్‌లు నూపా సునీత, శ్యామల తిరుపతిరావు తదిరులు పాల్గొన్నారు.








### కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుంది : బాగం

పాలకుల వైఖరి మారుతున్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో దేశంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సత్తుపల్లిలో జాతాను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని మతం, కులం పేరిట ప్రజల మధ్య విభజన రేఖ గీస్తున్నారన్నారు. ప్రజలను మరిచి పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు బలంగా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని ప్రజల పక్షాన ప్రశ్నించేందుకు కమ్యూనిస్టులు అవసరమని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. భారతదేశంలో వందేళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ప్రజల పక్షాన నికరంగా నిలబడి పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే బ్రిటిష్ వారు కమ్యూనిస్టు పార్టీ నేతలపై కుట్ర కేసులు పెట్టారని తెల్లవాడు పోయి నల్లవాడు వచ్చిన కమ్యూనిస్టులపై నిర్బంధం ఆగలేదని హేమంతరావు తెలిపారు. భారతదేశపు నడిబొడ్డున నిజాం రాజు స్వతంత్ర రాజుగా ప్రకటించుకుంటే వేల మంది కమ్యూనిస్టుల త్యాగాలతో నిజాం రాజ్యం భారతదేశంలో విలీనమైందని సాయుధ తెలంగాణ పోరాట యోధుల త్యాగాలు అజరామరమన్నారు. ఇప్పుడు దేశం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని 140 కోట్ల భారతీయుల కంటే మోడీ సన్నిహితులుగా ఉన్న 10 మంది కార్పోరేట్లే ఎక్కువయ్యారని వారి కోసం ఆపరేషన్ కగార్ పేరిట ప్రజలను పిట్టల్లా కాల్చి చంపుతున్నారని ఆయన ఆరోపించారు. అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ఆపరేషన్ కగార్ తెచ్చారని ప్రశ్నించే వారిని నిర్బంధించేందుకు అర్బన్ నక్సలైట్ అని ముద్ర వేస్తున్నారని అధికారం కోసం మతాన్ని ప్రయోగిస్తున్నారని హేమంతరావు తెలిపారు. వందేళ్ల పోరాటాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు పోరాటానికి కార్యోన్ముఖులను చేసేందుకు ఖమ్మంలో జనవరి 18న చారిత్రిక సభ నిర్వహించనున్నామన్నారు. ఈ సభకు వేలాదిగా తరలి రావాలని ఆయన సత్తుపల్లి ప్రాంత ప్రజలకు తెలియజేశారు. ఈ జాతా వేంసూరు, పెనుబల్లి, కల్లూరు, వైరా, తల్లాడ, కొణిజర్ల, రఘునాథపాలెం మండలాల్లో సాగింది. ఈ జాతాలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, నాయకులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సీతామహాలక్ష్మి, దండు ఆదినారాయణ, నాయకులు ఏబు, నిమ్మటూరి రామకృష్ణ, రెహమతుల్లా, రాజశేఖర్, లక్ష్మి, ఎస్‌కె షౌకత్, జ్యోతి, సత్యనారాయణ, ప్రసాద్, వెంకటేశ్వరరావు, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఏసిబి దాడి

(మొదటిపేజీ తరువాయి)

32వేల టన్నులు కట్ చేసిన కాంట్రాక్టర్ ఆ బిల్లుకు చెందిన రూ.3 లక్షల 51 వేల లంచం ఇచ్చేందుకు అధికారులకు వద్దకు వెళ్లి చెల్లిస్తుండగా ఏసిబి డిఎస్‌పి రమేష్ ఆధ్వర్యంలో దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కాగా ఈ వ్యవహారంలో మరి కొందరు అటవీ అధికారులు హస్తం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే పలువురు కాంట్రాక్టర్ల వద్ద నుండి టన్నుకు రూ. 90 నుండి రూ.110 వరకు కూడా వసూళ్లు చేసినట్లు పుకార్లు వినవస్తున్నాయి. అటవీ శాఖల అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. కాగా చాలా కాలం నుండి అటవీశాఖ కు చెందిన బిల్లులు ఆడిట్‌కు కూడా వెళ్లకుండా తొక్కిపడుతున్నట్లు పుకార్లు వస్తున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ట్రెంచ్‌లు కొట్టిన పనుల్లో భారీ అవకతవకలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీటిపై బిల్లులు చెల్లింపులు తదతర అంశాల్లో అధికారులు చేతి వాటం ప్రదర్శించినట్లు పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది.

## భట్టి ప్రోద్భలంతోనే
## సిపిఎం కార్యకర్తలపై అక్రమ కేసులు, నిర్బంధం




**ప్రజాపక్షం/ మధిర :** మధిర నియోజకవర్గంలో భట్టివిక్రమార్క ప్రోత్బలంతోనే మధిర, బోనకల్, చింతకాని మండలాల్లో పోలీసులు సిపిఎం పార్టీ కార్యకర్తలపై వాస్తవాలకి విరుద్ధంగా అక్రమ కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేయాలని చూడటం సరైంది కాదని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ విమర్శించారు. శనివారం అధికార కాంగ్రెస్ సిపిఎంపై అణివేచిత ధోరణికి వ్యతిరేకంగా మధిర పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జాన్‌వెస్లీ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని పాతర్లపాడు గ్రామంలో సిపిఎం రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య జరిగి రెండు నెలలు గడుస్తున్నా హంతకులు ఎవరో పోలీసులకు తెలిసినా తెలియనట్లు నటిస్తూ బాధిత కుటుంబ సభ్యులను, పార్టీ కార్యకర్తలను వేధించటం సిగ్గుచేటన్నారు. గడిచిన పంచాయతీ ఎన్నికల తర్వాత డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, ఆయన భార్య మల్లు నందిని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టి సిపిఎం పార్టీ కార్యకర్తలపై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న నిరంకుశపాలనకు వ్యతిరేకంగా పోరాడే నాయకులపై ఇలాంటి కేసులు చరిత్రలో కొత్తేమి కాదని అన్నారు. ఇలాంటి కేసులకు భయపడి కమ్యూనిస్టు చేతులు కట్టుకుని కూర్చోరని, పోరాటాలతో సరైన సమాధానం చెప్తామని అన్నారు. ప్రజాపాలన పేరుతో పోలీసు రాజ్యం నడపాలని ప్రయత్నం చేసిన నాయకులు కాలగర్భంలో కలిసిపోయారని, ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు బెదిరింపు రాజకీయాలను మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, ముదిగొండ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, పట్టణ కార్యదర్శి పడకంటి మురళీ, డివిజన్ నాయకులు పాపినేని రామనర్సయ్య, బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు తరలి రండి : జమ్ముల



**ప్రజాపక్షం/వైరా:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఆవిర్భవించి వంద వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలు ఈ నెల18న ఖమ్మంలో ఘనగా జరగనున్నాయి. ఈ నేపద్యంలో శత జయంత ఉత్సవాలు విజయవంతం చేయాలని చేపట్టిన జీబు జాత శనివారం వైరా వచ్చింది. ఈ జాతాకు సిపిఐ వైరా పట్టణ అధ్యక్షుడు మిట్టపల్లి రాఘవరావు ఆధ్వర్యంలో సిపిఐ శ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ వైరా, సత్తుపల్లి నియోజకవర్గంలో సిపిఐ శత జయంతి ఉత్సవాల పండుగలు జరిగాయి, పేద ప్రజల సమస్యలు పరిష్కరించడంలో సిపిఐ ఎప్పుడు ప్రజల పక్షాన నిలబడిందని దేశవ్యాప్తంగా సిపిఐ సమస్యల పోరాటంలో ఎంతో మందిని నాయకులు ప్రాణాలు అర్పించారని అన్నారు. ఖమ్మంలో జరిగే ముగింపుకు దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు ఖమ్మంకు తరలిరావాలని నాలుగు రోజులు పాటు ఖమ్మం ఎర్రజెండామయంగా మారిపోతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తన ఇంటి పండుగలా భావించి సిపిఐ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు భారీగా తరలిరావాలని జమ్ముల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నర్సింహారావు, సీతా మహాలక్ష్మి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, కొండా రామకృష్ణ, బండారుపల్లి ముత్తయ్య, మూట కొండా, గారపాటి అశోక్, దొబ్బల క్రిష్ణ, యాకూబ్‌అలి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దు



-13,795 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు
-అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయవద్దు
-నాగులవంచ సొసైటిని పరిశీలించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ప్రజాపక్షం/చింతకాని : ఖమ్మం జిల్లాలో 13,795 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎటువంటి అపోహలు నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు జిల్లాలో యూరియా సమృద్ధిగా ఉందని రైతులందరికి పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 13,795 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. మార్క్‌ఫెడ్ వద్ద 9,736 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 900 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 663 మెట్రిక్ టన్నులు, గతంలో ఉన్న సిఆర్‌పి స్టాక్ 2,495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి 2వేల ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండేవిధంగా చర్యలు చేపట్టామన్నారు. యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకెళ్లాలన్నారు. రైతులు అవసరమైన మేరకే యూరియా తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి ధనసరి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు విజయ్‌చంద్ర, చింతకాని తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్, ఎంపిడిఓ సిహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఏకరూప దుస్తులు పంపిణీ



ప్రజాపక్షం/ బోనకల్ : బోనకల్ అంగన్‌వాడీ కేంద్రంలో చదువుతున్న పిల్లలకు ఏకరూప దుస్తులను శనివారం ఆ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ, పంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుండి స్కూల్‌కు అలవాటు కావాలనే ఉద్దేశ్యంతో అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాడ్డాయని, పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచరే తల్లి లాగా చూసుకుని పిల్లలకు క్రమశిక్షణ నేర్పిస్తుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, చక్కటి విద్య నేర్పించే విషయంలో అంగన్వాడీ టీచర్ల కీలక పాత్ర ఉంటుందని, దానిఅనుగుణంగా వారు వ్యవహారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రం టీచర్, ఆయాలు పాల్గొన్నారు.

# అక్రమ కేసులతో బెదిరింపులు తాత్కాలికం



ప్రజాపక్షం/ బోనకల్ : ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమిని తట్టుకోలేక బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేసి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమంగా కేసులు బనాయించటాన్ని మాజీ జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు తీవ్రంగా ఖండించారు. శనివారం బోనకల్ మండలం ఆళ్లపాడు గ్రామంలో పర్యటించి అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్న కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. స్థానిక నాయకులతో కలిసి ఆ గ్రామంలో పర్యటించారు. అక్రమ కేసులతో బిఆర్ఎస్ కార్యకర్తలను బెదిరించటం సిగ్గుచేటని, ఇప్పటికైనా అధికార కాంగ్రెస్ వారు ఈ పద్ధతిని మార్చుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్‌కు పతనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటిసి బాణోతు కొండ, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మండల నాయకులు పారా ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, ఆళ్లపాడు సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, చుక్క రావు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలి

-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం నగర పరిధిలోని కొత్తగూడెంలో ఉన్న స్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ తెలిపారు. చింతకాయల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సిపిఐ కొత్తగూడెం శాఖ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పగడాల మల్లేష్ మాట్లాడుతూ 2012లో ప్రభుత్వం కొత్తగూడెంలో స్మశానవాటికకు సర్వే నెం. 408/39, 408/40, 408/41, 408/57లో 4.37 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అప్పటి నుంచి కొత్తగూడెం ప్రజలు ఆ స్మశానవాటికలోనే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్మశాన వాటికలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించామని తెలిపారు. అల్లిపురంలో ఏర్పాటు చేసినవిధంగానే స్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. స్మశానవాటికను అక్కడి నుంచి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తలు వస్తున్నాయన్నారు. స్మశానవాటికను తరలిస్తే ఆందోళన తప్పదని హెచ్చరించారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు కొత్తగూడెం శాఖ నుంచి అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం శాఖ కార్యదర్శి రావుల హన్మంతరావు, 15వ డివిజన్ కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, బుడిగె వెంకన్న, ఎస్‌కె మీరా, వాకదాని వలరాజు, జంగాల రాజు, దుగ్యాల వెంకన్న, మత్స్య సొసైటీ అధ్యక్షులు ముద్రబోయిన అప్పారావు, చింతకాయల లక్ష్మి నారాయణ, మాకనబోయిన నాగేశ్వరరావు, పొట్ల ప్రసాద్, ఏఐవైఎఫ్ అధ్యక్షులు తుపాకుల శ్రీకాంత్, కార్యదర్శి లింగం సురేష్, పగడాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరడలో జీవాలకు నట్టల నివారణ మందు



ప్రజాపక్షం/చింతకాని : నేరడ గ్రామంలో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులను శనివారం గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోట ముత్తయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంకెన నాగేశ్వరరావు, రాగం లింగబాబు, కనకపుడి రాములు, పశు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు యూనిఫాం పంపిణీ



ప్రజాపక్షం/చింతకాని : బస్వాపురం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు శనివారం యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల నర్సింహారావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య వైద్య రంగానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అంగన్ వాడీ చిన్నారులకు సైతం డ్రెస్ కోడ్ పెట్టి పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్రకాని నర్సింహారావు వార్డు సభ్యులు పాఠశాల ఉపాధ్యాయులు ఇందిరా, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ ఆవుల అనూష, ఆశా కార్యకర్తలు, చిన్నారులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు పెన్షనర్ల సదస్సు డైరీ ఆవిష్కరణ

-పోస్టర్లను విడుదల చేసిన సంఘ నేతలు



ప్రజాపక్షం/ ఖమ్మం : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టిఎన్‌జీవోస్ ఫంక్షన్ హాల్‌లో పెన్షనర్ల సమస్యలపై సదస్సు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ తెలిపారు. శనివారం సదస్సు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పట్ల దాటవేత ధోరణితో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. దాదాపు 21 మాసాలుగా ఉద్యోగ విరమణ చేసిన వారికి నగదు బకాయిలను చెల్లించడం లేదని దీనితో పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. పెన్షనర్ల సమస్యలపై సదస్సులో చర్చించి పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సులో పెన్షనర్ల డైరీని, క్యాలెండర్‌ను ఆవిష్కరించనున్నట్లు పుల్లయ్య, రవికుమార్ లు తెలిపారు. ఈ సదస్సుకు పెన్షనర్ల సంఘం జాతీయ నాయకులు డి. సుధాకర్, పూర్ణచందర్‌రావు, జయ భారతి, రాష్ట్ర నాయకులు ఎ. రాజేంద్రబాబు, ఎంవి నర్సింగరావు, ఆర్. ఉమాదేవి, ఎం. శంకరలింగం, వి. రాంమనోహర్, టి. పురుషోత్తం తో పాటు జిల్లాకు చెందిన ట్రెజరీ శాఖ డిడి వై. శ్రీనివాసరెడ్డి, ఎస్‌టిఓ ఎం. వేలాద్రి, టిజిఓ నాయకులు కొంగర వెంకటేశ్వరరావు, టిఎన్‌జీవో నాయకులు జి. శ్రీనివాసరావు, కె. శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాసరావు, కనపర్తి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, రాధాకృష్ణమూర్తి, పివి ఆర్‌కె ప్రసాద్, కనపర్తి నాగప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైరాలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పర్యటన

ప్రజాపక్షం/వైరా: వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆదివారం వైరా మున్సిపాలిటీలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ శంకుస్థాపన చేయనున్నారు. రాందాస్‌నాయక్ పర్యటనకు సంబంధించి ప్రభుత్వ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అభివృద్ధి పనుల ప్రారంభ శిలాఫలకాలను కూడా సిద్ధం చేశారు. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తీసుకురావడం జరిగింది. ఈ అభివృద్ధి పనులతో మున్సిపాలిటీ మరింత వేగంగా ముందుకు పోనుంది.

# జిల్లా వ్యాప్తంగా తనిఖీలు



ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : నేరాలు, రోడ్డుప్రమాదాలు, అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం తనిఖీలు ముమ్మరం చేసినట్లు పోలీసుకమిషనర్ సునీల్‌దత్ తెలిపారు. వాహనాల తనిఖీతో పాటు బ్యాంకులు, ఏటిఎంల పరిసరాల వద్ద పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. రాత్రి సమయాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు, వాహనాలను నిలువరించి తనిఖీలు చేసి వారి వివరాలు, ఆధారాలు పరిశీలించి అనంతరం సందేహం లేని వారిని వదిలివేస్తున్నామన్నారు. అదేవిధంగా ఇసుక, రేషన్‌బియ్యం, గంజాయి తదితర అక్రమ రవాణాను కట్టడిచేసేందేందుకు జిల్లా, రాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఈ మేరకు అన్ని స్టేషన్ల పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశామని సిపి తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్‌లు చేపట్టి మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. దొంగతనాలు జరగకుండా పాతనేరస్తుల కదలికలపై నిఘా ఉంచేలా ఎస్‌హెచ్‌ఓలకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. అనుమానిత వ్యక్తులు, వాహన చోదకులు తారసపడితే వారిని వివరాలు సేకరించి ఆధారాలను పరిశీలించి అనంతరం వారిని వదిలివేసేవిధంగా వెసులుబాటు కల్పిస్తున్నామని పోలీసు కమిషనర్ పేర్కొన్నారు.

# ఘనంగా మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/ తల్లాడ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను శనివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. యువకులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం రాములు మాట్లాడుతూ దయానంద్ ఎంతో మంది పేదలకు వైద్యం అందించి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తన కుటుంబ సభ్యులందరూ పేదలకు అండగా సేవా సంస్థను స్థాపించి పదవిలో ఉన్నా, లేకపోయినా అనేక కార్యక్రమాలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. రానున్న రోజుల్లో ఆయన మంచి ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినాల నర్సింహారావు, దగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, జాని పాషా, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్లలో జనసేవాదళ్ శిక్షణ



ప్రజాపక్షం/కొణిజర్ల : మండల కేంద్రం కొణిజర్లలో శనివారం దొండ పాటి రమేష్ అధ్యక్షతన జనసేవాదళ్ శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈకా ర్యక్రమానికి ముఖ్య అతిధిగా జనసే వాదళ్ శిక్షణ రాష్ట్ర ఇంచార్జ్ సిద్ధినేని కర్ణకుమార్ హాజరయ్యారు. ఈసంద ర్భంగా కర్ణకుమార్ మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యతో నిరాశ చెందుతూ పక్కదారి పడు తున్న యువతీ, యువకులను తమశక్తి సామర్థ్యంతో భవిష్యత్‌న తీర్చిదిద్దేందుకు అఖిలభా రత యువజన సమాఖ్య విద్యార్ధి సమాఖ్యల ద్వారా యువతీ యువకుల చైతన్యాన్ని కల్గిస్తు న్నామని తెలిపారు. యువత నిర్వీర్యం కాకుండా కాపాడాల్సిన బాధ్యత పాలకవర్గాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, ఏఐవై ఎఫ్ కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి గడల భాస్కర్‌రావు, మండల సహాయ కార్యదర్శి స్వర్ణ రమేష్, జిల్లా నాయకులు శ్రావణ్‌కుమార్, వేములకొండ రమేష్, సోమయ్య, దొండపాటి సూర్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గ్యాస్ పొయ్యి, సిలిండర్ అందజేత



ప్రజాపక్షం/సత్తుపల్లి: రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా సత్తుపల్లి కల్పతరు రోడ్ లోని ప్రభుత్వ పాఠశాలకు 16వ వార్డు మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు రూ 10 వేల విలువ గల గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యిని విరాళంగా శనివారం అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి, దయానంద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల కృష్ణయ్య, కాళంగి గురవయ్య, ఈడా రాఘవరావు, జొన్నలగడ్డ శ్రీను (దేవీ స్వీట్స్ )విరివాడ నాగభూషణం, టోపీ శ్రీను, మార్బుల్ రామకృష్ణ , షేక్ వలి, చవ్వా సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో మెటీరియల్ కొనుగోలుకు కొటేషన్ల ఆహ్వానం

ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో మెటీరియల్ కొనుగోలు కోసం కొటేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ జి రవి శనివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు మణుగూరు ప్రభుత్వ ఐటిఐకి కేటాయించిన నిధులతో మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని ఎలక్ట్రిషన్ ఫీట్టర్ డీజిల్ మెకానిక్ ట్రేడ్లకు సంబంధించి ముడి సరుకుల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా ట్రేడ్లకు సంబంధించిన సరుకుల కొటేషన్లను ఈనెల 5 నుంచి 10వ తేదీ వరకు స్వీకరించడం జరుగుతుందన్నారు. జిఎస్టి నమోదు కలిగిన సంస్థలు కొటేషన్లు సమర్పించడానికి అర్హులన్నారు. కొటేషన్లు సమర్పించోదలిచినవారు పూర్తి వివరాల కోసం 9989637594 కు కాల్ చేసి తెలుసుకోవాలన్నారు. లేదా మణుగూరు ప్రభుత్వ ఐటీఐ లో స్వయంగా సంప్రదించి పూర్తి వివరాలు పొందవచ్చు అన్నారు.

## సింగరేణి మనుగడకే 'పీకే ఓసీ' గని అవసరం



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు ప్రాంతంలోని ప్రతిష్ఠాత్మకమైన పీకే ఓసీ డీప్ సైడ్ ఓపెన్ కాస్ట్ మైనింగ్ గనిని తెలంగాణ జెన్‌కోకు కాకుండా సింగరేణి కాలరీస్ కంపెనీకి కేటాయించాల్సిందేనని, పినపాక శాసనస భ్యులు పాయం వెంకటేశ్వర్లు చేసిన విజ్ఞప్తికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్ర మార్క మల్లు సానుకూలంగా స్పందించారు. ఈ విష యమై శనివారం ఎల్ఆర్ నెం. 2096/ఎమ్మెల్యే/పినపాక/2026 గా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాసిన లేఖను స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పినపాక నియో జకవర్గ ప్రజల భవిష్యత్తు, సింగరేణి కార్మికుల కుటుంబాల భద్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

## అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : అంగన్వాడీలను సద్వినియోగం చేసుకోవాలని భైరవునిపల్లి సర్పంచ్ గుండపనని లక్ష్మణరావు సూచిం చారు. మండలం లోని భైరవునిపల్లి గ్రామం లో అంగన్వాడీ కేంద్రంలో శనివారం పిల్ల లకు యూనిఫామ్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నారులు కు అనేక సేవలు అందుతున్నట్లు తెలిపారు. చిన్నారులకు కేంద్రంలో మంచి బోధనా అందిస్తున్నా రని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.పార్వతీ, పంచాయతీ కార్యదర్శి బి.రవీ, ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, ఎన్ఎం టి.స్వాతి, అంగన్వాడీ టిచర్ ఐ.లక్ష్మిపద్మ, పి.కోటేశ్వరి, గ్రామ పెద్దలు కనకబండి సీతారాములు, గోళ్ళ శ్రీనివాస్ రావు, గండు సైదులు ఆశా వర్కర్లు త్రివేణి, భాగ్యలక్ష్మి తదితరులు. అదే విధంగా మండలం లోని కోర్లగూడెం అంగన్వాడీ కేంద్రంలో శనివారం పిల్లలకు యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్వాడీ టీచర్ బచ్చలకూరి నిర్మల ఉప సర్పంచ్ వెంకటరావమ్మ, బచ్చలకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్ నిర్మల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గం ను ఘనంగా సన్మానించారు.

# 18న ఖమ్మంలో సిపిఐ సభకు తరలిరండి

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి**



ప్రజాపక్షం/కొణిజర్ల : ఈనెల 18న ఖమ్మంలో జరిగే సిపిఐ వందేళ్ల మహా బహిరంగసభకు పెద్ద ఎత్తున ప్రజలు కదిలిరావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రం కొణిజర్లలో ఆయన విస్తృత ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సుదీర్ఘ పోరాటాలతో పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరతంరం పోరాడిన సిపిఐ శతవసంతాలు ఖమ్మంలో పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో బిజెపి ప్రధనమంత్రి నరేంద్రమోది ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుమచి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరిస్తూ ప్రజ లకు మేలు జరుగుతున్న చట్టాలను రద్దు చేస్తూ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలను మార్చుకుంటు పరిపాలన కొనసాగిస్తున్న నరేంద్రమోడి ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు ప్రజలు చైతన్యంతో పోరా టాలకు సమాయత్తం కావాలని ఆయన తెలిపారు. జనవరి 18 న ఖమ్మంలో ప్రతిఒక్కరు ప్రచారం నిర్వహించాలని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు, సీతా మహాలక్ష్మి, యర్రా బాబు, దొండపాటి రమేష్, గడల భాస్కర్‌రావు, స్వర్ణ రమేష్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీను, వెంకయ్య, సైదులు, సోమయ్య, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐ నూరేళ్ల చరిత్ర

**-18న ఖమ్మంలో జరిగే సభను జయప్రదం చేయండి - జమ్ముల జితేందర్‌రెడ్డి**





ప్రజాపక్షం/ తల్లాడ : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పుట్టి భారత గడ్డపై నూరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సిపిఐ జిల్లా ప్రచార జాతా శనివారం తల్లాడ మండలానికి చేరింది. తల్లాడ మండలంలో కార్యక ర్తలు భారీగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానుద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ భారత కమ్యూ నిస్టు పార్టీ నూరేళ్ల చరిత్రలో అలుపెరగని పోరాటాలు చేసి అను నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థా యిగా నిలిచిపోయిందన్నారు. అనేక రాష్ట్రాల్లో సాయుధ పోరాటాలు, దేశ వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. కమ్యూనిస్టులపై మతోన్మాద దాడులు పెరిగిపోయాయని, ఈ క్రమంలో ప్రజలు చైతన్యవంతులై ఈ మతోన్మాద ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు ఒక సుదీర్ఘమైన చరిత్ర ఉందని, ఈ జెండాని ఖమ్మం జిల్లా ప్రజలు కడుపులోపి పెట్టుకుని ప్రేమించారని ఆయన అన్నారు. పోరా టాల ఖిల్లాగా పేరుపొందిన ఖమ్మం గడ్డపై దేశవ్యాప్త భారత కమ్యూ నిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ జరుగుతుందని, ఈ సభకు వేలాదిగా గ్రామ గ్రామాన సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నర్సింహారావు, సిహెచ్.సీతామహాలక్ష్మి , దండు ఆదినారాయణ, మద్దోజు శ్రవణ్‌కుమా ర్, నల్లమోతు నర్సింహారావు, సిపిఐ మండల కార్యదర్శి రమేష్, నియో జకవర్గ మహిళా నాయకురాలు రంజాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు

**-మెగా రక్తదాన శిభిరం**
**-యాచకులు, కూలీలకు అల్పాహారం**
**-ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ**





ప్రజాపక్షం/సత్తుపల్లి: రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు దయన్న జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మట్టా అభిమానుల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. సేవా కార్యక్రమాలతో ప్రజాహితానికి నాంది పలికారు దయానంద్ అభిమానులు. సామాజిక బాధ్యతను చాటే విధంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచారు. ముఖ్యంగా తలసేమియా వ్యాధిగ్రస్థుల అవసరాలను దృష్టి లో ఉంచుకొని ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన పొందింది. రక్తదానం మహాదానమనే నినాదాన్ని ఆచర ణలోకి తీసుకువచ్చేలా ఈ కార్యక్రమం నిలిచింది.వేడుకలలో భాగంగా యాచకులు, కూలీలకు అల్పాహారం పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలు మానవత్వాన్ని చాటుతూ పేదల పట్ల దయన్న అనుచరుల నిబద్ధతను ప్రతిబింబించాయి. జన్మదిన వేడు కలలో మరో ప్రధాన ఆకర్షణగా వెంగళరావు నగర్ పాత సెంటర్ నుంచి రాణీ సెలబ్రేషన్స్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. ఐదు మండలాల నుంచి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే దంపతుల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు రాజకీయ ప్రాధాన్యతను చేకూర్చారు. ర్యాలీ మొ త్తం నినాదాలు, బ్యానర్లు, జెండాలతో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.అనంతరం అనుచరులు, అభిమానులు 50 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయ కులు మాట్లాడుతూ, జన్మదిన వేడుకలను కేవలం ఆర్భాటాలకు పరి మితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు.మొత్తంగా దయన్న జన్మదిన వేడుకలు సేవ, రాజకీయ ఐక్యత, ప్రజాస్పందనకు ప్రతీకగా నిలిచి, భవిష్యత్తులోనూ ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగిం చాలని పలువురు ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు దోమ ఆనంద్, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శివ వేణు, పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నకేశవ రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవ రపు శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు చలగుళ్ళ నరసింహారావు, వంద నపు సత్యనారాయణ, కమల్ పాషా, పింగుల సామ్యూల్, గుండు ఉమా, దొడ్డా శ్రీనివాసరావు, మానుకోట ప్రసాద్, వంగరి రాకేష్, బత్తుల భరత్ ,విరివాడ అజయ్, మళ్లూరి దిలీప్, కళ్యాణ్, తమ్మిశెట్టి గణేష్, శివ ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజల రాణి, మాజీ వార్డు కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శత వసంత ముగింపు సభను జయప్రద్రం చేద్దాం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



ప్రజాపక్షం/బూర్గంపాడు:ఈ వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో సిపిఐ పార్టీ ఎన్నో ఒడిదుడుకు లను చవి చూసిందని, శత వసంత ముగింపు సభను జయప్రదం చేద్దామని సిపిఐ జిల్లా కార్య దర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ శత వసంత ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాతాను సారపాక చేరుకుంది. ఈసందర్భంగా సారపాక సెంటర్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదలు బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ నాటి నుండి నేటి వరకు అలుపె రగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భారత స్వతంత్రాని కంటే ముందే ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర భారత వని కోసం ఎందరో కమ్యూనిస్టు యువ కిషోరాలు ప్రాణ తర్పణం చేశారాన్నారు. నేడు దేశంలో అమలవుతున్న అనేక చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమే అని, పోరాడి సాధించుకున్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా పేర్లు మారుస్తుందని మండిపడ్డారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు(లడ్డా) మాట్లాడుతూ ఈనెల 18న ఖమ్మం నగరంలో సిపిఐ శతవసంత ఉత్సవాల ముగింపు సభ జరగనుందని, ఈ సభకు దేశ నలుమూలల నుండి ప్రతినిధులు తరలివస్తున్నారని, ముగింపు సభ విజయవంతం చేసేందుకు పెద్ద ఎత్తున కదలాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు నారాయణ, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు సారెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మి కుమారి, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, రేసు ఎల్లయ్య, సీని యర్ నాయకులు నల్లజాల సత్యనారాయణ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారామిరెడ్డి, నాయకులు బర్ల వెంకటేశ్వర్లు, ఎండి సాజిద్, సిద్దారపు సుబ్బారెడ్డి, పాండవుల బిక్షం, గాదె శ్రీను, వంకాయలపాటి నాగేశ్వరరావు, కోటమర్తి శ్రీనివా సరావు, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల కోసం వందేళ్లుగా పోరాడుతున్న పార్టీ సిపిఐ

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేంద్రరెడ్డి**



ప్రజాపక్షం/పెనుబల్లి: జనవరి 18 జరిగే సిపిఐ శతవసంతాల బహి రంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్య దర్శి జమ్ముల జితేంద్ర రెడ్డి అన్నారు. 100 వసంతాల బహిరంగ సభ జయప్రదం కోరుతూ వియం బంజర లో ప్రచార జాతాన్ని ప్రారంభిం చిన ఆయన మాట్లాడారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ పుట్టి వందేళ్లు అయిందని వందేళ్ళ కమ్యూనిస్టు పార్టీ దేశ స్వతంత్రం కోసం పీడితుల పక్షాన దున్నేవాడికి భూమి కావాలని రాజభరణాల రద్దు కోసం బ్యాంకుల జాతీయకరణకోసం అనేక పోరాటాల నిర్వహించిం దని కమ్యూనిస్టు పార్టీ పుట్టినప్పుడు అనేక నిర్బంధాలకు గురై బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టు పార్టీని బ్యాన్ చేశారని అన్ని అడ్డం కులు అధికమించి దేశంలో 100 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. దేశంలో భూస్వామ్య వ్యవస్థ రద్దు కోసం దున్నేవాడికే భూమి కావాలని తెలంగా ణలో వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించి 4500 మంది కమ్యూనిస్టుల రక్త తర్పణంతో పది లక్షల ఎకరాలు భూములు పేదలకు పెంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు మరింత పేదలుగాను ధనవంతులు కుబేర్లుగాను మారుతున్నా రని దేశ అభివృద్ధి కంటే దేశ ప్రజల సంక్షేమం కంటే నరేంద్ర మోడీకి అంబానీ ఆదానీల సంక్షేమ ముఖ్యమైందని లక్షల కోట్ల రాయితీలు కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చి పేదలకు చెందిన ఉపాధి హామీ పథకాన్ని కూడా రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అందులో భాగంగా మహాత్మా గాంధీ పేరు తీసేసి ఈ చట్టాన్ని రద్దు చేయడం కోసం కుట్రలు సాగిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీని ఆద రించాల్సిన అవసరం ఉందని రేపు జనవరి 18 ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభకు 5 లక్షల మందితో జరుగుతుందని ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నరసింహారావు మాట్లాడుతూ బహిరంగ సభ విజయవంతం కోసం గ్రామ గ్రామాన కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా నాయకురాలు సీతామహా లక్ష్మి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సత్తుపల్లి మండల కార్యదర్శి తడి కమల్ల యోబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐది వందేళ్ల పోరాటం



ప్రజాపక్షం/కల్లూరు: కార్మిక వర్గ పరిరక్షణ కోసం వందేళ్లుగా పోరా డుతున్న సిపిఐ 100 వసంతాల బహిరంగ సభను జయప్రదం చేయా లని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు. కల్లూరు లోని ప్రచార జాతలో పాల్గొని ఆయన మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 తారీఖున సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా భారతదేశా నికి సంపూర్ణ స్వాతంత్రం కావాలనే అందిస్తూ ఏర్పడిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గ పరిరక్షణ కోసం అనేక చట్టాలు హక్కులు సాధన కోసం ఎందరో అమరుల త్యాగాలతో అనేక చట్టాలను తీసుకొచ్చిందని అట్టి చట్టాలను కాపాడుకోవాలంటే కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సింగ్ నరసింహారావు అన్నారు. కల్లూరుకు వచ్చిన సందర్భం గా ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడు లుగా విభజించి దేశంలో కార్మిక వర్గంపై కత్తి దూసిందని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ దేశంలో రైతులు కార్మికులు కష్టజీవులు పేదల కంటే కార్పొరేట్ కంపెనీల మీద ఎక్కువ ప్రేమ చూపుతున్నారని అంబానీ ఆదానీలకు ఇప్పటికే లక్షల కోట్ల రూపాయలు మాఫీలు చేశా రని ఆయన విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యం రక్షణ కోసం, రాజ్యాంగ రక్షణ కోసం ఈ దేశంలో ప్రజా సంక్షేమం కోసం సిపిఐ అనేక పోరాటాలు త్యాగాలు చేసిందని అన్నారు. జనవరి 18 తారీకు ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న కాలంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథ కాన్ని తీసివేయడానికి కుట్ర పందుతుందని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సిహెచ్ సీతామహాలక్ష్మి , జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్ రంజాన్ బి, సత్తుపల్లి మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, ప్రజాసంఘాల నాయ కులు, కార్యకర్తలు ,అభిమానులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్



ప్రజాపక్షం/కూసుమంచి: కూసుమంచి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు స్కూల్ బస్సు డ్రైవ ర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు. పెనుబల్లి మండలంలో శుక్రవారం అదుపు తప్పి కాలువలో బోల్తా పడిన స్కూల్ బస్సు ఘటనను దృష్టిలో పెట్టుకొని తనిఖీలు నిర్వ హించారు. విద్యార్థులను తమ బిడ్డలను భద్రంగా తీసుకెళ్లి క్షేమంగా ఇంటికి చేరుస్తాయని విశ్వసించే తల్లిదండ్రుల నమ్మకాన్ని విస్మరించకుండా స్కూళ్ల యాజమాన్యాలు స్కూల్ బస్సుల ఫిట్నెస్‌పై క్షేత్రస్థాయిలో చొరవ తీసుకోవాలని సూచించారు. అదే విధంగా బస్సు డ్రైవర్లకు మద్యం సేవించి బస్సులు నడపకుండా అవగాహన కల్పించాలన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచలో అక్ర మంగా నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాలశాఖ అధికారులు పట్టుకొన్న సంఘటన శనివారం జరిగింది. స్థానిక గట్టా యిగూడెంలో గల 3016022 అను నెంబర్ గల రేషన్ షాపులో రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టించడానికి షాపు వెనక ఉన్న ఖాళీ ప్రదేశంలోని రేకుల షెడ్‌లో నిల్వ చేశారనే పక్కా సమాచారం మేరకు జిల్లా సివిల్ సప్లై అధికారులు సిబ్బందితో కలిసి షాపును తనిఖీ చేయటానికి వెళ్ళారు. షాపుకు తాళం వేసి ఉండటంతో డీలర్‌కు ఫోన్ చేశారు. స్పందించక పోవటంతో షాపు వెనకాల ఉన్న రేకుల షెడ్‌లోని అక్రమ బియ్యాన్ని బియ్యాన్ని పట్టుకొన్నా రు. అనంతరం రేషన్ షాపులో బియ్యం స్టాక్‌ను పరిశీలించగా తక్కువగా ఉన్నాయని తెలి సింది. నిభంధనలకు వ్యతిరేకంగా మంచినూనె, పప్పు, ఉప్పు, కారం, పసుపు తదితర నిత్యావసర సరుకులను విక్రయిస్తున్న తెలిసింది. డీలర్ వజ్జా రమాదేవిపై కేసు నమోదు చేశారు. ఈ విషయంపై జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా అధికారి ప్రేమ్ కుమార్ వివరణ కోరగా అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న 5 కింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేశామన్నారు. తదుపరి ఉన్నతాధికారులకు తగు నివేదిక అందజేస్తామని చెప్పారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



ప్రజాపక్షం/జూలూరుపాడు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకాంప్లెక్స్ హెడ్ మాస్టర్ టి లక్ష్మి నరసయ్య ఆధ్వర్యంలో కాంప్లెక్స్ స్థాయిలో స్టేట్ ఉమెన్ టీచర్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించి, మహిళా ఉపా ధ్యాయినులను ఘనంగా సత్కరించారు. మహిళా మణు లు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు టి లక్ష్మి నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈనాటి సన్మాన గ్రహీతలు నిమ్మగడ్డ ఉమా, సూరపనిని శాంత కుమారి, అరుణకుమారి పి. ఉమామహేశ్వరి, బానోత్ సునీత, కేలోత్ లలిత వి. శకుంతల జిల్లా ఉపేంద్రమ్మ కాంప్లెక్స్ ఉపాధ్యాయురాలు జి ఉమామహేశ్వరి, కె వెంకట నరసమ్మ, పాయం సరిత, ఎస్.కె ఇంతియాజ్ బేగం లను సన్మానించడం జరిగింది.

## మహనీయురాలు సావిత్రి భాయి పూలే



ప్రజాపక్షం/నేలకొండపల్లి : మహిళల చదువు, అభ్యు న్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రి భాయి పూలే అని అంబేద్కర్ ఐడియాలజిస్ట్ పెద్దపాక వెంకటేశ్వరరావు అన్నారు. మండల లోని భైరవునిపల్లి గ్రామంలో సావిత్రి భాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత సావిత్రి భాయి పూలే చిత్రపటానికి సర్పంచ్ గుండపనేని లక్ష్మణరావు పూలమాలవేసి నివా ళులు అర్పించారు. అనంతరం పెద్దపాక వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలేటీ ఉమామహేష్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీలు కనకబండి సీతారా ములు, నూక చిన్న నాగయ్య, వార్డు సభ్యులు గోపి ఉపేందర్,పెద్దపాక వెంకన్న, పొలంపల్లి వీరగోపి, వేనేపల్లి రామాంజనేయులు.గ్రామ పెద్దలు మరికంటి రమేష్, గండు సైదులు, పొలంపల్లి వేంకటపిచ్చయ్య, ముత్యాల వెంకటేశ్వరరావు, కుంచం బిక్షం, పొలంపల్లి నారా యణ, పెద్దపాక సత్యం, పొలపల్లి శ్రీను, కుక్కల నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు పంపిణీ

ప్రజాపక్షం/సత్తుపల్లి: రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా. మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి పట్టణ జూనియర్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల విద్యార్థు లకు వ్యాసరచన పోటీలను యువ సేవా సమితి ఆద్వర్యంలో శనివారం నిర్వహించారు. విజేతలకు సత్తుపల్లి శాసనసభ్యులు డా.మట్టా రాగమయి, రాష్ట్ర నాయకుడు డా. దయా నంద్ ల చేతుల మీదుగా బహుమతి,ప్రశంసా పత్రాలు అందించారు. పోటీల్లో మొదటి బహుమతిని కే.జస్వీత (శ్రీవాణి కాలేజ్)డి నర్మద (శ్రీవాణి కాలేజీ) ద్వితీయ బహుమతి ఉమ్మశ్రీ (గర్ల్స్ జూనియర్ కాలేజీ)లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ సేవ సమితి ఫౌండర్ జొన్నలగడ్డ రాజు, కిన్నెర మని, దుగ్గిరాల నరేష్ కుమార్ నాయుడు,యర గొర్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ చాలా అందమైంది

**-నాకు కూడా నిక్కరు వేసుకోవాలనిపిస్తోంది**
**-మానవజన్మకు సార్థకత అవసరం**
**-డాక్టర్ కే నారాయణ**





**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:** విద్యార్థి దశ ఎంతో అందమైన మిమ్మల్ని అందరిని చూస్తుంటే నాకు కూడా నిక్కరు వేసుకోవాలనే కుతూహలం కలుగులోందని సిపిఐ సీనియర్ నాయకులు, పార్టీ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ కే నారాయణ అన్నారు. శనివారం చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులుగా ఉండడం ఎంతో, ఈ విద్యార్థి దశలో నేర్చుకున్న పాఠాలు జీవితాలను మలుపు తిప్పుతాయని చెప్పారు. సమస్త జీవరాశులలో మానవ జన్మ ఎంతో పవిత్రమైనదని, అలాంటి ఈ మానవ జన్మకు సార్థకత తీసుకురావాలన్నారు. సమ సమాజ స్థాపన కావలసిన జ్ఞానం తరగతి గదుల నుండే మొదలవుతుందని, తోటి వారికి తోడ్పాటు అందిస్తూ సమాజాన్ని తీర్చిదిద్దాలన్నారు. అంతా చక్కగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తేవాలని, జీవితాల్లో స్థిరపడి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. మారుమూల ప్రాంతంలో విలువలతో కూడిన విద్యా ప్రమాణాలను నేర్పిస్తున్న డాక్టర్ డిఎన్ కుమార్ ఆశయం తనను ఆకట్టుకుందని, ఈ ఆశయం రాబోయే రోజుల్లో మరింత గొప్పగా చిగురించాలని చెప్పారు.

# విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పని చేయాలి

**-కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఘనంగా మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్బంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తో కలిసి సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుల, మత, వర్ణ వివక్షత అధికంగా ఉన్న ఆ రోజుల్లోనే సావిత్రిబాయి పూలే బాలికల చదువు కోసం విశేషమైన కృషి చేశారన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులు ఇంకా చక్కగా కృషి చేసి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయులు గౌరవ ప్రథమైన స్థానంలో ఉన్నారని పిల్లలను అభివృద్ధి దిశగా నడిపించాలన్నారు. పిల్లల్లో నైతిక విలువలు పెంపొందిస్తూ చక్కగా ఎదిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువా, మెమోంటో, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి చైతన్యజైని, డిఈవో కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్, సెక్టోరల్ అధికారుల బృందం రామకృష్ణ, పెసర ప్రభాకర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, రూబీ, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, సన్మానగ్రహీతలు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయాల తరలింపు త్వరగా పూర్తి చేయాలి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ భవనాలకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రైవేటు బిల్డింగ్‌లలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాలకు తరలింపుపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈసందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు బిల్డింగ్‌లలో నడుస్తున్న ప్రభుత్వ కార్యాలయాలను ప్రభుత్వ భవనాలకు షిఫ్ట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈ మేరకు ఖమ్మం జిల్లాలో ప్రైవేటు బిల్డింగ్‌లలో నడుస్తున్న 12 కార్యాలయాల తరలింపుపై అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. చింతకాని మండలం రేపల్లేవాడ రైల్వే కాలనీ, రాఘవాపురం, నర్సింహాపురం గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని అప్పటి వరకు అద్దె చెల్లింపులు జనరల్ ఫండ్ నుంచి చేపట్టాలన్నారు. కామేపల్లిలోని చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కార్యాలయం పండితాపురం కమిటీ హాల్ భవనానికి , ఖమ్మం అర్బన్ సిడిపివో చిల్డ్రన్స్ హోమ్ వద్ద ఉన్న భవనానికి తరలించాలని సూచించారు. తిరుమలాయపాలెం సిడిపివో కార్యాలయాన్ని తరలించేందుకు అనువైన భవనాన్ని ఎంపిక చేయాలన్నారు. ఖమ్మం రూరల్, మధిర, సత్తుపల్లి సిడిపివో కార్యాలయాలను అందుబాటులో ఉన్న భవనాలకు త్వరగా తరలించాలన్నారు. జిల్లా ఇన్సూరెన్స్ యూనిట్ టిఎస్ జిఎల్ఐ కార్యాలయాన్ని పాత మున్సిపాలిటీ కార్యాలయానికి తరలింపుకు హ్యాండ్ఓవర్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాబేరాకు 24 మంది విద్యార్థులు ఎంపిక



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రముఖ గ్లోబల్ టెక్నాలజీ కన్సల్టింగ్, డిజిటల్ ఇంజనీరింగ్ సంస్థ కొల్లాబేరాకు ఎస్‌బిఐటి కళాశాలకు చెందిన 24 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో కొల్లాబేరా కంపెనీ ప్రాంగణ నియామకాలు చేపట్టింది. ఈ సందర్బంగా గుండాల కృష్ణ మాట్లాడుతూ విప్లవాత్మక మార్పులు జరుగుతున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ రంగంలో పెరుగుతున్న డిజిటల్ సేవల దృష్ట్యా రానున్న రోజుల్లో మరింత ఆదరణ ఉంటుందని ఆయన తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అమెజాన్, హెచ్‌సిఎల్ వంటి కంపెనీలకు క్లయింట్స్‌గా కలిగి ఉండటమే కాకుండా ఫార్చ్యూన్ 100 కంపెనీలలో 59 శాతం సంస్థలకు డిజిటల్ సేవలను అందించడంలో కొల్లాబేరా కంపెనీ భాగస్వామ్యంగా ఉందన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ డేటా ఇంజనీరింగ్, క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి ఆధునీక రంగంలో డిజిటల్ సొల్యూషన్స్ అందిస్తున్న ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ కొల్లాబేరాకు తమ విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. తమ విద్యార్థులకు నిరంతరం ప్రణాళికాబద్ధంగా అందిస్తున్న క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ ద్వారా ఈ సత్ఫలితాలను సాధించగలుగుతున్నామని వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య తెలిపారు. ప్రిన్సిపాల్ డా॥ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంగణ నియామకాల్లో 140 మంది సిఎస్‌సి, 70 మంది ఈసిఈ విద్యార్థులు పాల్గొన్నారని అందులో రాత పరీక్షకు ఎంపికై తదుపరి మౌకిక పరీక్షకు పలువురు అర్హత సాధించారని తెలిపారు. తుది పరీక్షలో 24 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. వారికి వార్షిక వేతనం రూ. 3లక్షలు ఉంటుందని రాజ్‌కుమార్ తెలిపారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రాంగణ నియామకాలు సాధించిన కొల్లాబేరా డిజిటల్ హెచ్ఆర్ ఎగ్జిక్యూటీవ్ ధృవను కళాశాల యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ డా॥ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని పువ్వాడ నగర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉపాధి హామీ నిధులు రూ. 77 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు సర్పంచ్ సిద్ధిఖ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సిద్ధిఖ్ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారణకు బోర్ల ద్వారా నీటిని మిషన్ భగీరథ ట్యాంకుకు ఎక్కించేందుకు కొత్త పైపు లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలో అంగన్‌వాడీ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. శనివారం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ బద్రి, ఉప సర్పంచ్ బండి వెంకన్న విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ లింగమలేని నళిని అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. అణగారిని వర్గాల అభ్యున్నతి కోసం విద్య అవసరమని భావించి దేశంలోనే తొలి బాలికల పాఠశాల స్థాపించి సామాజిక అసమానతలు ధిక్కిరించారని, స్త్రీ హక్కుల కోసం కృషి చేశారని అన్నారు. అనంతరం మహిళా అధ్యాపకులు లక్ష్మీ కాంతం, దొడ్డ పద్మావతి, తగరం యశోద, బుజమ్మ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు, గ్రంథ పాలకులు అనుమోలు మోహన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా ఎస్సై పుప్పాల రామారావును కలిసిన డివైఎఫ్ఐ జిల్లా నాయకత్వం



**ప్రజాపక్షం/వైరా:** వైరా సబ్ ఇన్స్‌పెక్టర్ పుప్పాల రామారావుని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి బొడ్డు మధు , జిల్లా అధ్యక్షులు నాగుల్‌పాషా మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పుప్పాల రామారావు మాట్లాడుతూ సమాజంలో యువత పెడదోవ పెట్టకుండా చేస్తున్న కృషిని అభినందించారు. ముఖ్యంగా గంజాయి డ్రగ్స్, ఇతర చెడు వ్యసనాల బారి నుండి యువతను రక్షించేందుకు నిర్వహించిన యువ చైతన్య సైకిల్ యాత్ర వంటి కార్యక్రమాలు సమాజానికి అవసరమని ఆయన కొనియాడారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీస్‌శాఖకు ఇలాంటి ప్రజా సంఘాల సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.

# ఏ ఓటరు ఎక్కడో..?



**ప్రజాపక్షం/కల్లూరు:** పురపాలక ఎన్నికల్లో భాగంగా ఓటర్లు ముసాయిదా నోటీసు బోర్డులో ప్రకటించడంతో ఆయా వార్డుల వాసులు ఆశావాహులు ఆ జాబితాలను పరిశీలించుకోవడానికి మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉత్సాహవంతులు కార్యాలయంకు బారులు తీరుతున్నారు. అధికారులు ఇన్ వార్డులో ప్రదర్శనగా ఉంచిన జాబితాలను ఏ వార్డులో నా ఓటు ఉందో లేదో చూసుకుంటున్నారు .దీంతో మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో తప్పులు తడకలతో ఓటర్ల జాబితా ఉందని ఒకే కుటుంబంలో ఓట్లు నాలుగు ఉంటే నాలుగు వార్డులలో విభజించి ఉన్నాయని కొన్ని ఓట్లు అసలే లేవని లబోదిబో మంటున్నారు. ఈ విషయమై సిపిఐ మండల కార్యదర్శి దామల దయాకర్ రావు, పలు పార్టీల నాయకులు మున్సిపాలిటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఓటర్ల జాబితాను తప్పుల తడకలను సవరిస్తున్నామని రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకుంటామని అందరికీ సమన్వయతో న్యాయం చేస్తామని కమిషనర్ రామచంద్రరావు అన్నారు. మున్సిపాలిటీలో 20 వార్డులలో ఉన్న పార్టీల ప్రతినిధులు కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు.

# వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవానికి నాంది పలకాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



ప్రజాపక్షం/ అశ్వారావుపేట : నేటి సమాజంలో ఆధునీకత, వాతావరణ పరిస్థితులకనుగుణంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించి నూతన పద్ధతులతో రైతులు వ్యవసాయం చేసేలా విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో నాలుగు రోజులు పాటు జరుగనున్న విశ్వవిద్యాలయస్థాయి ఆటల పోటీల ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ వ్యవసాయంలో చాలా ముఖ్యమైన శక్తివంతమైన వృత్తి అని, సాంకేతికత సాయంతో వ్యవసాయంలో అతిత్వరలోనే చాలా మార్పులు చోటుచేసుకుంటాయని అన్నారు. సగటు రైతు ఒక ఐఎఎస్ అని, ఐఎఎస్ అంటే ఇండియన్ అగ్రికల్చరల్ సర్వీస్ అని కితాబునిచ్చారు. ఇలాంటి వ్యవసాయానికి సాయం చేసే అవకాశం ఉన్న వ్యవసాయకళాశాల విద్యార్థులు, అధ్యాపకులు చాలా అదృష్టవంతులని పేర్కొన్నారు. ఆటల్లో కేవలం గెలుపోటములే కాక పాల్గొనడం ముఖ్యమని, ఈ కార్యక్రమాన్ని ఒక పోటీలా మాత్రమే కాకుండా ఒక అభ్యాసనలా ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవాలని సూచించారు. డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్, డాక్టర్ చల్లా వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ ఎస్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందని, విశ్వ విద్యాలయ స్థాయిని అంతర్జాతీయ స్థాయికి తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత విద్యార్థుల మీద ఉందని పేర్కొన్నారు. మనకి పండుగ ముందే వచ్చిందని, ఈ నాలుగు రోజులు పాటు జరగబోయే ఆట పోటీల నివేదికను యూనివర్సిటీ అబ్జెర్వర్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి పొందపరిచారు. ఈ పోటీలకు విశ్వవిద్యాలయం పరిధిలోని 13 కళాశాలల నుండి 467మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంతకుమార్, ఆఫీసర్ ఇన్ చార్జి ఆఫ్ స్టూడెంట్స్ యాక్టివిటీస్ డాక్టర్ ఎం.రామ్ ప్రసాద్, కళాశాల విద్యార్థులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళల చదువు కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రిబాయి పూలే



ప్రజాపక్షం/ములకలపల్లి: మహిళల చదువు, అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు నేటి విద్యార్థులు, యువత కృషి చేయాలని సిపిఐ జిల్లా రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ అన్నారు. సావిత్రి భాయి పూలే 195వ జయంతిని ములకలపల్లి సిపిఐ పార్టీ కార్యాలయం వద్ద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా పేరు గడించారన్నారు. 19వ శతాబ్దపు ఆనాటి అజ్ఞానపు చీకట్లను చీల్చుతూ బానిస సంకెళ్లను తెంచి సమాజంలో మహిళలకు, వితంతువులకు, బాలికలకు, అణగారిన వర్గాలకు విద్యా, గౌరవాన్ని సాధించిన విదుషీమణి సావిత్రి బాయి అని అన్నారు. సావిత్రిబాయి జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహిళోద్ధరణకు సావిత్రిబాయి చేసిన సేవలు అనన్యం అసామాన్యమని అన్నారు. సావిత్రిబాయిని భారతీయ మొదటి తరం స్త్రీవాదిగా వర్ణిస్తారన్నారు. మగవారికి మాత్రమే చదువుకునే పరిస్థితులలో నుండి ఆడవారు కూడా చదువుకునే స్థితికి తీసుకొచ్చిన మహాగొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి, సిపిఐ నాయకులు మిరియాల వెంకన్న, పసుపులేటి లక్ష్మీ పతి, రావుల రమేష్, నాకిరికంటి నర్సారావు, సాయి, జగదీష్, నల్లి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.


# పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలి

**- 6న భద్రాచలంలో జరిగే ర్యాలీని విజయవంతం చేయండి**



ప్రజాపక్షం/పాల్వంచ : ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు సాగుచేసుకొంటున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, పోడు భూములపై అటవీ అధికారుల దాడులను వెంటనే నిలిపివేయాలని తెలంగాణరైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ డిమాండ్ చేశారు. పాల్వంచలోని ఆ సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సంధర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీలు దశాబ్దాలుగా పోడు భూములు సాగు చేసుకొనిజీవనం సాగిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన పాలకులు ఏరుదాటిన తరువాత తెప్ప తగిలేసిన చందంగా పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా ఆదివాసీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వాల ద్వంద విధానాలతో ఫారెస్ట్ అధికారులు దశల వారీగా పోడు భూములను స్వాధీనం చేసుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 5వ, షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న ఆదివాసీ ప్రజలను దేశ వ్యాప్తంగా 1952 రాష్ట్రపతి గెజిట్ ప్రకారం షెడ్యూల్ ట్రైబల్‌గా గుర్తించారని అన్నారు.దీనిని అన్ని రాష్ట్రాలు అమలుచేస్తున్నాయని కావునా చత్తీస్‌ఘడ్ ప్రాంతం నుండి వచ్చిన ఆదివాసీలు సాగుచేసుకొంటున్న భూములకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టం, 1996 షెడ్యూల్డ్ ఏరియా పంచాయితీరాజ్ చట్టం, 1997 సుప్రీం కోర్టు సమత జడ్జిమెంట్ తదితర చట్టాలను అమలు చేయాలన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ ఈ నెల 6వ, తేదీన భద్రాచలంలో జరిగే ర్యాలీ, ఐటిడిఏ కార్యాలయం ఎదుట ధర్నాకు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమంలో నాయకులు మోరె రవి, సూరెపల్లి వెంకటేశ్వర్లు, శర్వ నారాయణ, కుంజా వెంకటేశ్వర్లు, ఊకం పాపారావు, మడివి సోమయ్య, రెంటాల నారాయణ, రాజు, గంగయ్య, మమత, సోమక్క, పద్మ పాల్గొన్నారు.

# మోతెగడ్డ ఆలయ అభివృద్ధికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు కృషి



ప్రజాపక్షం/బూర్గంపాడు: మోతెగడ్డ వీరభద్రుడి ఆలయ అభివృద్ధికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని ట్రస్టు ఛైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య తెలిపారు. బూర్గంపాడు సొసైటీ మాజీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావుతో కలిసి వీరభద్రుడి ఆలయాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. గతేడాది వరదలకు కూలిపోయిన గోడ నిర్మాణంతో పాటు కళ్యాణ మండపం నిర్మాణం చేపడతామని తెలిపారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి వివిధ పనులు చేసినట్లు వివరించారు. ధ్వజస్తంభం నిర్మాణంతో పాటు స్వామివారికి ఆభరణాలు బహుకరించినట్లు తెలిపారు. ఈ శివ రాత్రి నాటికి పనులు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. తన కుమారుడు ప్రవాస భారతీయులు డాక్టర్ తాళ్లూరి రాజా శ్రీకృష్ణ, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్, కుమారై డాక్టర్ గొట్టిపాటి అనితారాణిల సహకారంతో అభివృద్ధి పనులు పూర్తి చేయనున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ గుడే కృష్ణ, స్థానికులు ఐతరాజు సీతారామరాజు, సతీష్, ఆలయ అర్చకులు వీరబ్రహ్మేంద్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ దోపిడీ చేస్తున్న ఐటిసి



ప్రజాపక్షం/బూర్గంపాడు: ఆసియా ఖండంలోనే అతి పెద్ద కాగితపు పరిశ్రమ బూర్గంపాడు మండలంలోని సారపాకలో గల ఐటిసి పిఎస్‌పిడి పరిశ్రమ ఇందులో పని చేయాలని స్థానికులతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా అనుకుంటారు, సకాలంలో వేతనాలతో పాటు పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు ఉండటమే ప్రధాన కారణమని, ఇక్కడే అసలు చిక్కు అదే కార్మికుల శ్రమ దోపిడీ జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ఎంఎల్ నాయకులు డి పున్నంచందర్ ఆరోపించారు. శనిఆరం బూర్గంపాడులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలున్నప్పటికీ వేతన ఒప్పందాలు ఉల్లఘన జరుగుతోందని విమర్శించారు. అవుట్ సోర్సింగ్ పేరుతో కార్మికులకు చెల్లించాల్సిన కనీస వేతనాన్ని కూడా చెల్లించకుండా, లీవులు ఇవ్వకుండా బోనస్ ఇవ్వకుండా చట్టబద్ధంగా కల్పించాల్సిన అనేక సదుపాయాలు కల్పించకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన ఐటిసి పిఎస్‌పిడి కర్మాగారంలో ఏళ్ళ తరబడి పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, శ్రమ దోపిడి నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు



ప్రజాపక్షం/చంద్రుగొండ: కొంత మంది కావాలనే ఉద్దేశంతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, దీనిని సహించేది లేదని సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి అన్నారు. శనివారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ పంచాయితీని అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, దానికి అందరి సహకారం ఉండాలన్నారు. అదే విధంగా గ్రామంలో కోతుల బెడద, కుక్కల బెడద నివారించాలని గ్రామస్తులు కోరారని దీనిని దృష్టిలో ఉంచుకొని నివారించేందుకు ఏర్పాటు చేస్తుండగా కొంత మంది పని గట్టుకుని మండల అధికారులకు ఫోన్లు చేసి నిలుపుదల చేసినట్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో డ్రైనేజీ , గ్రంథాలయం వీధిలైట్లు, రోడ్లు తదితర సమస్యలను తన దృష్టికి తీసుకోస్తే పంచాయితీ నిధులతో పాటు ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణతో మాట్లాడి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నిలుపుతానన్నారు. ఇప్పటికైనా అభివృద్ధికి సహకరించాలని తోటి పాలకవర్గాన్ని కోరారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి రాజేందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/కారేపల్లి: పిఆర్‌టియూ సింగరేణి మండల శాఖ నూతన క్యాలెండర్‌ను మండల కేంద్రంలో నూతన క్యాలెండర్‌ను మండల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి డి జయరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ శంకర్, వి మంగీలాల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

**కారేపల్లి బీసీ కాలనీ ప్రైమరీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ**

సింగరేణి మండలంలోని కారేపల్లి బీసీ కాలనీ ప్రైమరీ పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి డి జయరాజు పరిశీలించారు. ఈసందర్భంగా ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని పరిశీలించారు.

# నూతన పాలకవర్గానికి ఘన సన్మానం



ప్రజాపక్షం/కారేపల్లి: సింగరేణి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కారేపల్లి సింగరేణి కమ్యూనిటి హాల్‌లో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కమిటీ తరపున కొత్తగా ఎన్నికైన సింగరేణి గ్రామ పంచాయితీకి పాలకవర్గానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సింగరేణి గ్రామ పంచాయితీ పాలకవర్గం, కమిటీ సభ్యులు మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జయంతిని జరుపుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. సావిత్రిబాయి పూలే ఆనాడు చేసినటువంటి పోరాటాల వల్లనే ఈనాడు ఎంతో మంది మహిళలు నాయకురాలుగా ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారని, నాయకులు అయ్యారంటే ఈ రోజు ఆమె చేసిన ఆనాటి త్యాగాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు సోమందుల నాగరాజు, కార్యదర్శి ఆదెర్ల రామారావు, సెక్రటరీ దానమైన సమ్మయ్య, ఉపాధ్యక్షులు జలకరి వెంకటాద్రి, నందనూరి సురేష్, కొమ్ము ఉపేందర్, తడికమళ్ళ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




ప్రజాపక్షం/ఇల్లందు: జనవరి 5,6,7 తేదీలలో వరంగల్‌లో జరిగే ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఇల్లందు పట్టణంలో జగదాంబసెంటర్ నుండి పాతబస్టాండ్ వరకు విద్యార్థులుభారీ ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా పిడిఎస్‌యు మాజీ పూర్వ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ము సారంగపాణి, పిడిఎస్‌యు జిల్లా నాయకులు గంగాధర గణేష్‌లు మాట్లాడుతూ శాస్త్రీయ విద్యాసాధన, సమ సమాజ స్థాపన లక్ష్యంగా పని చేస్తున్న పిడిఎస్‌యు విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్‌లో జరుగుతున్న పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభలో విద్యార్థుల సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించుకొని ఉద్యమాలను తీవ్రతరం చేసేందుకు నిర్వహిస్తున్న ఈ మహాసభలను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు లక్ష్మీ నరసింహ, రామ్‌చరణ్, అయాష్, యాసర్, అఖిల, శృతి, నవ్య పాల్గొన్నారు.

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు

**-ఏఐ సాంకేతికతతో అతి వేగానికి చెక్**
**-10 ఫిట్ ఫుట్‌పాత్ ఏర్పాటు**
**-రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గత మూడేళ్లలో సుమారు 3,200లకు పైగా ప్రమాదాలు జరిగాయని, 30 జంక్షన్లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని తెలిపారు. జంక్షన్ల వద్ద రోడ్డు భద్రత ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చునన్నారు. 30 జంక్షన్ల వద్ద వాహానాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు రాబోయే 15 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్‌ల వద్ద అవసరమైన తగు చర్యలు తీసుకోవాలన్నారు. జంక్షన్ల వద్ద భారీ వాహనాలు టర్నింగ్ సమయంలో రోడ్డు ఆక్రమణల వల్ల ప్రమాదాలు అవుతున్నట్లు గుర్తించామని వెంటనే అనుమతులు లేని నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు సైడ్ డస్ట్ వల్ల వాయుకాలుష్యం అధికమవుతుందని దీని నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఖమ్మం నగరంలో రోడ్లపై ఎక్కడ పార్కింగ్ చేయడానికి అనుమతించవద్దని నో పార్కింగ్ ప్లేసులో పార్కింగ్ చేసే వాహానాలకు నిబంధనల ప్రకారం జరిమానాలు విధించాలన్నారు. ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగంగా ప్రయాణించే వాహానాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి వైరా రోడ్డు వరకు 10 ఫిట్ ఫుట్‌పాత్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో వీలైనంత వరకు ఫుట్‌పాత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో పనిచేయని సిగ్నల్స్‌కు మరమ్మతులు వెంటనే చేపట్టాలని, జనవరి 15 నాటికి అన్ని ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తి స్థాయిలో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. వైన్ షాపుల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత షాప్ ఓనర్‌కు ఉంటుందని రోడ్లపై వాహానాలు పార్కింగ్ చేయరాదన్నారు. స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌తో పాటు ఓవర్ లోడింగ్ కాకుండా చూడాలన్నారు. విద్యా సంస్థల బస్సు ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలిపేలా బస్సుల వెనక ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేద్దాం : సాబీర్ పాషా



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈనెల 18న ఖమ్మం నగరంలో జరిగే సిపిఐ శత వసంత ఉత్సవాల ముగింపు సభను జయప్రథం చేద్దామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. శనివారం జిల్లాలో ప్రారంభమైన ప్రచార జాత సాయంత్రానికి భద్రాచలం చేరుకుంది. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో సాదనపల్లి సతీష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో సిపిఐ ఆవిర్భవించి వందేళ్లయ్యిందని, ఈ వందేళ్లలో పీడిత,తాడిత ప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలు చేసిందన్నారు. భద్రాచలం ప్రాంతానికి, సిపిఐకి విడదీయరాని అనుబంధం ఉందని, ఈ ప్రాంతం నుండి పార్లమెంట్‌కు సిపిఐ ప్రతినిధులను పంపారని గుర్తు చేశారు. భద్రాచలాభివృద్ధిలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంతాభివృద్ధికి చేసిన వాగ్ధానాలను నిలబెట్టుకోవాలన్నారు. పోలవరం ప్రాజెక్టు పేరుతో భద్రాచలాన్ని అశాస్త్రీయ పద్దతిలో ముక్కలు చెక్కలు చేశారని, ఏపిలో విలీనం చేసిన ఐదు గ్రామపంచాయితీలను తెలంగాణలోని భద్రాచలంలో తిరిగి కలపాలన్నారు. రాముడు ఇక్కడుంటే రాముని భూములు ఆంధ్రాలో ఉన్నాయని, తద్వారా అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతోందని, కనీసం చెత్తవేసుకునేందుకు జానెడు జాగ లేదన్నారు. పాలకులు తలుచుకుంటే ఇది చిన్న పని అని, కేంద్రం కావాలనే తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని అన్ని భూములకు మళ్లించాలని, ఆ తర్వాతే ప్రక్కకు తీసుకెళ్లాలని చెప్పారు. ఈ వందేళ్ల పాటు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన సిపిఐ,రాబోయే వందేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో మనగలదని, ప్రజా ఆశీర్వాదమే పార్టీకి బలమని చెప్పారు. ఖమ్మంలో ఐదు లక్షల మందితో ముగింపు సభ జరగనుందని, దేశ విదేశాలకు చెందిన కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతున్నారని చెప్పారు. ఈ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున ప్రజలను తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, మున్నా లక్ష్మీ కుమారి, మీసాల భాస్కర్ రావు, మువ్వా వెంకటేశ్వరరావు, శోభన్, గుంజా ఏడు కొండలు, కొక్కిరేని అశోక్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

**దుమ్ముగూడెంలో :** కమ్యూనిస్టుల పాలనను ప్రపంచ దేశాలు కోరుకుంటున్నాయని కమ్యూనిస్టులు లేరనే వారికి ఇదో చెప్పపెట్టువంటిదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. ప్రచారం జాత దుమ్ముగూడెం మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా మండల కార్యదర్శి బొల్లోజు వేణు పార్టీ శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ సిపిఐ నూరేళ్ల ఉత్సవ ముగింపు సభను జయప్రథం చేసేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. త్యాగాలతో పునీతమైన ఈ పార్టీ మరో పందేళ్ల పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున నూతన ఉత్తేజంతో ఉద్యమిస్తుందన్నారు. ఈ ప్రాంతలో పేదలు, గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు సిపిఐ ఆధ్వర్యంలో జరిగాయని, పోడు భూములకు పట్టాలు, పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పేందుకు పార్టీ అగ్రభాగాన నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, నాయకులు వీశంశెట్టి పూర్ణచంద్రరావు, మున్నా లక్ష్మీ కుమారి, మువ్వా వెంకటేశ్వరరావు, నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, అజ్మీర శైలజ, కుంజా కనకరత్నం, పాయం వెంకటేష్, గొంది నాగేశ్వరరావు, కొర్సా కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య రాజకీయాలను ప్రోత్సహించేది సిపిఎం పార్టీనే..

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ**



**ప్రజాపక్షం/ మధిర :** ఖమ్మం జిల్లాలో హత్య రాజకీయాలను ప్రోత్సహించేది సిపిఎం పార్టీనే నని, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్‌పై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు. శనివారం మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మధిర నియోజకవర్గాన్ని గతంలో ఎన్నడూ లేనివిధంగా కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోనే భట్టివిక్రమార్కకు శాంతి కాముకుడు అనే పేరు ఉందని, ఆ ప్రజాస్వామికంగా, హింసాత్మకంగా వ్యవహరించిన వ్యక్తి అసలే కాదన్నారు. శాంతియుతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్న మహోన్నతమైన వ్యక్తి భట్టివిక్రమార్క అని అన్నారు. రాష్ట్రానికే ఉప ముఖ్యమంత్రిగా ఉండి అభివృద్ధికి దిక్చూచిగా ఉన్న భట్టిపై ఈ విధంగా మాట్లాడటం సరైన పద్దని కాదన్నారు. గతంలో సిపిఎం అధికారంలో ఉన్న సమయంలో ప్రతి గ్రామంలో హత్య రాజకీయాలతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని, మధిర నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో పెళ్లికి పిల్లలను ఇవ్వాలంటనే ఆనాడు భయపడే పరిస్థితి ఉందని ఆరోపించారు. నేడు మధిర నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. ఇప్పటికైనా సిపిఎం నాయకులు అభివృద్ధి ప్రదాత భట్టిపై అసత్య ప్రచారాలు మానుకుని మధిర నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా, మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, వైస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయకులు యన్నం కోటేశ్వరరావు, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్, మనుగోటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పి బంక్‌లో పెట్రోలు కొలతలు తేడాపై ఫిర్యాదు

**- తనిఖీ చేసిన మధిర సివిల్ సప్లై డిటి**



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల కేంద్రంలోని హెచ్‌పి బంక్‌లో గత కొన్ని రోజులుగా పెట్రోల్ కొలతల్లో అవకతవకలు జరుగుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అయినా సంబంధిత బంక్ యజమానులు వినియోగదారుల మాటలను పట్టించుకోక వారి ఇష్టానుసారంగా వ్యవహరించడంతో సమస్య జఠిలమైంది. ఇదే క్రమంలో శనివారం కృష్ణాజిల్లా పెద్దాపురం గ్రామానికి చెందిన వినియోగదారుడు చెరుకుమల్లి నరేష్ తన ద్విచక్ర వాహానానికి 8లీటర్లు పెట్రోల్ కొట్టించగా పెట్రోల్ తగ్గినట్లు అనుమానం వచ్చి రీడింగ్‌ను పరిశీలించగా బంక్ సిబ్బంది సరైన సమాధానం చెప్పకుండా ఆ రీడింగ్‌ను మార్చి వేయడంతో అతనికి అనుమానం వచ్చి సిబ్బందితో వారించటంతో వివాదం ముదిరింది. వినియోగగదారుడు వెంటనే ఎర్రుపాలెం తహశీల్దార్‌కు, మధిర సివిల్ సప్లయి అధికారులకు, స్థానిక ఎస్సైకు సమాచారం ఇవ్వడంతో సంబంధిత అధికారులు బంక్ వద్దకు వచ్చి ప్రజల సమక్షంలో విచారణ జరిపి బంక్‌లో ఉన్న సిబ్బందిని జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వినియోగదారులు వందలాది మంది చేరుకుని బంక్ యాజమానుపై పలు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు పై అధికారులతోమాట్లాడి సోమవారం వరకు బంక్‌లో ఎటువంటి అమ్మకాలు చేయకూడదని ఆదేశాలు జారీ చేశారు. డిటి ప్రసన్న మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యత ప్రమాణాలను, కొలతలను పరీక్షించుకునే హక్కు ఉందన్నారు. సోమవారం బంక్ వద్ద తనిఖీలు నిర్వహించి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవికుమార ఎఎస్ఐ కె.చంద్రశేఖర్, సిబ్బంది నరేష్, ఉపేందర్, సాబీర్‌ఖాన్, జిపిఓలు బాలయ్య, శ్రీనివాస్‌రాజు, వినియోగదారులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ ముచ్చట్లు..!

**-రిజర్వేషన్లపై తర్జనభర్జనలు**
**-ఓటర్ జాబితా విడుదలపై జోరుగా చర్చలు**
**-పురః పోరుకు సిద్ధమంటున్న ఆశావాహులు**

**ప్రజాపక్షం/వైరా:** రాష్ట్రంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయబాట ఎగరవేసిన అధికారి కాంగ్రెస్ పార్టీ అదే ఊపుతో మున్సిపాలిటీ ఎన్నికల్లో అదే ఊపుతో కొనసాగించేందుకు సిద్ధమవుతుంది. అందుకు అనుగుణంగానే రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఓటర్ల జాబితా షెడ్యూలు విడుదల చేయడంతో కొత్త సంవత్సరంలో మున్సిపాలిటీలో పోటీ చసే ఆశావాహులకు తీపుకబుర్లు చెప్పినట్లు అయింది. జనవరి చివరి వరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యేటట్లు, ఫిబ్రవరి మొదటి వారంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలోనే వైరా మున్సిపాలిటీలో చైర్మన్ కౌన్సిలర్ పోటీ చేయాలని అనుకున్న ఆశావాహులు రిజర్వేషన్లపై జోరుగా చర్చలు చేస్తున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు పురపోరుకు సిద్ధమవుతున్నాయి. ఈ పురపోరులో పొత్తులు కలిసి వచ్చే పార్టీలతో చర్చలకు కూడా సిద్ధమవుతున్నాయి. ఓటర్ల జాబితా ముసాయిదా మున్సిపాలిటీ కార్యాలయంలో ఇప్పటికే విడుదల చేశారు. అయితే రిజర్వేషన్ల ఏర్పాటుపై ఆయా పార్టీలు తర్జనబర్జన పడుతున్నాయి. ఆయా పార్టీల నాయకులు పాత రిజర్వేషన్లు ఉంటాయా, కొత్త రిజర్వేషన్లు వస్తాయా అనేది ఆశావాహుల్లో చర్చ జరుగుతుంది. వైరా




మున్సిపాలిటీ చైర్మన్ పీఠం ఏ వర్గానికి రిజర్వేషన్ అవుతుందా అనే దానిపై ప్రతి ఇద్దరు కలిసిన చోట అదే చర్చ కొనసాగుతూ ఉంది. మరల ఎస్సీ సామాజిక వర్గానికి వస్తుందా లేదా జనరల్ అవుతుందా, బిసిగా మారుతుందా, ఎస్టీగా ఉంటుందా అనే దానిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మరోపక్క అధికార కాంగ్రెస్ పార్టీలో రిజర్వేషన్ ఏదైనాప్పటికీ చైర్మన్ పీఠం కోసం పెద్ద ఎత్తున పోటీ పడుతున్నారు. ఓసి, బిసి రిజర్వేషన్లు వస్తే ఎవరిని రంగంలోకి దింపాలి అనే దానిపై జోరుగా చర్చలు జరుగుతూ ఉన్నాయి. మున్సిపాలిటీలో 20వ వార్డులు ఉన్నాయి. 20 వార్డుల రిజర్వేషన్ పాత పద్ధతే ఉంటుందా, లేదా కొత్త పద్దతుల్లో రిజర్వేషన్ మారుతాయి అనే దానిపై మాజీ కౌన్సిలర్‌లలో ఓ రకమైన ఆందోళన నెలకొందని చెప్పవచ్చును. మరోపక్క నూతనంగా కౌన్సిలర్ల బరిలో దిగేందుకు చూస్తున్న వారు ఏ రిజర్వేషన్ అయినా ఏ వార్డు నుంచి పోటీ చేయాలనే దానిపై సమాలోచనలు జరుపుతున్నారు. ఏది ఏమైనప్పటికీ వైరా మున్సిపాలిటీలో మున్సిపాలిటీ పీఠం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే.